# జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతోంది

## ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష



కడప డిసెంబర్ 18, ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా జరగని విధంగా జగనన్న ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష అన్నారు. ఆదివారం నగరంలో ఎస్. డి.ఆర్. ఎఫ్. నిధులతో వై జంక్షన్ నుండి సంజన్న సర్కిల్ వరకు రూ.75 లక్షల వ్యయం తో డ్రైన్ కాలువకు, అప్సర థియేటర్ జంక్షన్ నుండి కె.సి. కాలువ వరకు ఎస్. డి.ఆర్. ఎఫ్. రూ. 1 కోటి, 99 లక్షలతో నిర్మించిన కాలువలకు శిలాఫలకాల ను ఆవిష్కరించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శివకోటి రెడ్డి, నాగేంద్ర, జయమ్మ, బండి ప్రసాద్, మల్లీశ్వరి, గంగరాజు , నాయకులు రెడ్డి సుబ్బారెడ్డి, ఆర్ఎన్ఐ తోట కృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 19 డిసెంబర్ 2022


## చెరువులో పడి వ్యక్తి మృతి

రామాపురం.డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని కశిరెడ్డిగారిపల్లి పంచాయతీ కొత్తపల్లికు చెందిన చింతకాయలు ప్రసాద్ (32) అనే వ్యక్తి అనుమానస్పదంతో ఆదివారం నాయునిచెరువులో పడి మృతి చెందినటుల ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ కొత్తపల్లికి చెందిన చింతకాయల ప్రసాద్ తన మిత్రులతో కలసి మందు తాగారు. శనివారం ఉదయాన్ని వెళ్లారని తను సాయంత్రానికి రాకపోవడంతో వెంట వెళ్లిన మిత్రులు అందరూ ఇంటికి వచ్చారని తన భర్త ఇంటికి చేరకపోవడంతో శనివారం సాయంత్రం పోలీస్‌లకు పిర్యాదు చేశారు. మరుసటి రోజు వెతుకుతూ ఉండగా నాయునిచెరువు కట్టపై బట్టలు, చెప్పులు, చెరువులో మృతదేహం కనిపించింది. పోలీస్‌లకు సమాచారం రావడంతో వెంటనే ఎస్ఐ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని చెరువులో తేలాడుతున్న మృతదేహాన్ని బయటకు తీసి శవపరీక్షకై లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం శవాన్ని బందువులకు అప్పగించి మృతుని భార్యా కుమారుడు ఉన్నారని తెలిపారు. మృతుని మరణానికి గల కారణాలుకు సంబందించి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తీగ లాగితే డొంక కదిలింది...



రాజంపేట అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త

- రాజంపేట - రాయచోటి రహదారిలో 20 కోట్ల విలువైన స్థలం వెలుగులోకి
- నిబంధనలకు విరుద్ధంగా అడంగల్‌లో మార్పులు, చేర్పులు
- కేంద్రియ విద్యాలయం కోసం కలెక్టర్ పరిశీలన
- వెబ్‌ల్యాండ్‌లో తొలగించేందుకు కలెక్టర్‌కు నివేదిక పంపిన ఆర్‌డిఒ

తీగ లాగితే డొంక కదలింది. ప్రభుత్వ అవసరాల కోసం ప్రధాన రహదారిలో భూములను పరిశీలించిన రెవెన్యూ అధికారులకు కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కనిపించింది. కాదంటే మ్యాన్యువల్ అడంగల్‌లో నిబంధనలకు విరుద్ధంగా అనుభవదారుల పేర్లు ఎక్కాయి. అంతటితో ఆగకుండా దురాశతో మరో 6 కోట్ల విలువైన స్థలాన్ని కూడ ఆక్రమించారు. రాజంపేట కేంద్రియ విద్యాలయం ఏర్పాటుకు ఈ భూమి, కడప - చెన్నై ప్రధాన రహదారిలోని మరో భూమిని జిల్లా కలెక్టర్ గిరీషా పరిశీలించి వెళ్లారు. దీంతో విలువైన 2 భూముల విషయం బయట పడింది. కాదంటే కడప - చెన్నై ప్రధాన రహదారిలోని స్థలం ఇదివరకే డిక్కో ద్వారా ఇళ్లు కట్టించేందుకు కేటాయించిన స్థలం. మరొకటి రాజంపేట - రాయచోటి రహదారిలోని బ్రాహ్మణపల్లె వద్ద పక్క పక్కనే ఉన్న జగనన్న లేఅవుట్, ముస్లిం ఈద్గా భవనాలకు పక్కనే వెలుగు చూసింది. బ్రాహ్మణపల్లె సర్వేనంబరు 204-ఎలో 282.62 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని సబ్‌డివిజన్ చేశారు. అందులో సర్వేనంబరు 301లో 5.43 ఎకరాలు, సర్వేనంబరు 302లో 5.40 ఎకరాలు భూమి ఉంది. అయితే ఈ భూమితో పాటు మరో 4 ఎకరాలు కూడ ఆక్రమించారు. ఈ భూమిని సర్వేనంబరు 204-ఎలో 12 ఎకరాలు, 223/1పి 91 సెంట్లు, 223/2పిలో 2.88 ఎకరాలు, మొత్తం 15.79 ఎకరాలు నటకల బాలాజి, నటకల త్రిపురసుందరి పేరుతో 1423 పసలిలో నమోదు అయి ఉంది. అయితే భార్య భర్తలకు ప్రభుత్వ భూమి కేటాయించే అవకాశం లేదు. అంతేగాకుండా అసైన్‌మెంట్ రికార్డుల్లో కూడ వీరిపేర్లు లేవు. కాని సంగరాజు సుబ్బరామరాజు పేరుతో 5.43 ఎకరాలు,



ఎస్.విజయ్‌కుమార్‌రాజు పేరుతో 5.40 ఎకరాలు అసైన్‌మెంట్ చేసినట్లు తెలుస్తోంది. 301, 302 సర్వేనంబర్లు ఒరిజనల్ సర్వేనంబరు 204-ఎ నుంచి స్ప్లిట్ చేయలేదని తహశిల్దారు సర్వే రిపోర్టు ద్వారా నివేదికను సిద్ధం చేసి ఆర్‌డిఒకు పంపినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఈ భూములను అప్పటి విఆర్‌ఒ వి.రాఘవేంద్ర అడంగల్‌లో బాలాజి, త్రిపురసుందరి ఎక్కించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్‌డిఒ వీరిని వెబ్‌ల్యాండ్ నుంచి తొలగించేందుకు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా 2015-16లో తహశిల్దారు 10.83 సెంట్ల భూములను డిస్ప్యూట్ రిజిష్టర్‌లో నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఆర్‌డిఒ రిపోర్టు నివేదిక మేరకు జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకొంటారో వేచి చూడాల్సిందే.

# నీరు గారుతోన్న ప్రభుత్వ ఆశయం

- 75ఏళ్ల అమృతోత్సవ భారతంలో విద్యకు నోచుకోని గిరిజన బాలికలు
- పశువుల కాపరిగా బడిఈడు పిల్లలు
- సమాజంలో ఉన్న అడవిని తలపిస్తున్న వైనం
- ఆధార్ కార్డులకు నోచుకోని గిరిజనులు
- అధికారులూ కరునించండి అంటున్న మానవతావాదులు
- ఇటుకల తయారీ కూలీలుగా చిన్నారుల తల్లిదండ్రులు
- కొండెక్కిన గిరిజనుల బతుకులు
- కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా పురోగతి లేదనే విమర్శలు
- అవగాహన లోపమా.. గిరిజనులకు శాపమా



ఓబులవారిపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని అమృతోత్సవాలు జరుపుకుంటున్న భారత దేశంలో గిరిజనుల బతుకులు బండరాళ్లలో బండ బారుతున్నాయి. బతుకుదెరువు కోసం ఎక్కడెక్కడి నుంచో కొన్ని సంవత్సరాల క్రితం వచ్చి ఇటుకల బట్టీల కూలీలుగా కొంత మంది యజమానుల వద్ద నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఓబులవారి పల్లెలో ఉన్న జీవీ పురం పంచాయతీ పరిధిలో కొంత మంది ఇటుకల బట్టీల యజమానుల వద్ద నాగమ్మ, నారాయణ గిరిజన మహిళలు కూలి చేసుకొని ఇటుకల కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. అయితే ఈ దంపతులకు ముగ్గురు కుమార్తెలు గంగాదేవి, నాగ, రాజీ అనే చిన్నారులు మేకలు మేపుకుంటూ ప్రతి దినం ఇక్కడ పంట పొలాల్లో ఉన్నారు. కోట్లాది రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి, విద్య కోసం ఖర్చు చేస్తున్నా కొంత మంది గిరిజనులకు అందని ద్రాక్ష లా మారుతున్నాయి. మండలానికి కూతవేటు దూరం లో ఈ గిరిజన పిల్లలు విద్యకు నోచుకోక, పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన చిన్న పిల్లలు మేకల కాపరులుగా దర్శనమిస్తున్నారు. ప్రభాతవార్త ప్రతినిధి కొన్ని నెలలుగా ఈ పిల్లలను చూస్తూ వారి విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకోగా మా తల్లిదండ్రులు మమ్మల్ని బడికి పంపలేదని, మాకు బడి తెలియదని చెప్పారు. ఆదివారం మేకలు మేపుతున్న వారి జీవనశైలిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చిన్నారుల తల్లిదండ్రులతో హాస్టళ్లలో చేర్పించి అన్ని విధాలా భోజన వసతి, బట్టలు, పుస్తకాలు ఇప్పించి మిమ్మల్ని చదివిస్తారని మీరు చదుకోవాలని వారికి తెలిపారు. అందుకు అమ్మా నాన్నలు వారి ఆదేశాల మేరకు చదువు కుంటామని బదలిచ్చారు. సంబంధిత ఉన్నతాధికారు లు చొరవ చూపి బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి వారికి విద్యాభ్యాసం నేర్పి భావితరాలకు విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని పలువురు అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పిల్లలు రైల్వేకోడూరు నియోజకవర్గంలో అధికంగా ఉన్నారని, వీరిని బడిలో చేర్పించాలని కోరుతున్నారు.



# ఆధిపత్యం కోసమే హత్య!



- పథక రచనకు ప్రొద్దుటూరు వాసితో ఒప్పందం
- రామశేషు హత్య కేసులో నలుగురి అరెస్ట్

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 18, ప్రభాతవార్త:

రాజకీయంగా ఎదగాలంటే ఆయన అడ్డు తొలగించుకోవాలని వవారు భావించారు. గతంలో ఎదుర్కొన్న అవమానాలను మనసులో ఉంచుకొని పథకం పన్నారు. అనుకున్న ప్రకారం అంతకొందించారు. కానీ చివరకు కటకటాలపాలయ్యారు. జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన గార మండల ఉపాధ్యక్షుడు, వైకాపా నాయకులు బరాటం రామశేషు హత్య కేసును పోలీసులు చేధించారు. ఇందులో నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీసు సమావేశంలో ఎస్పీ రాధిక వివరాలు వెల్లడించారు. గార మండలంలోని శ్రీకూర్మం గ్రామూనికి చెందిన బరాటం రామశేషును ఈనెల 6న ఉదయం ఎవరో నరికి చంపేశారని ఆయన తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. డీఎస్పీ మహేంద్ర పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలతో జల్లెడ పట్టగా విషయం బయటకొచ్చింది. రామశేషు గ్యాస్ గోదాం దగ్గర ద్విచక్ర వాహనాన్ని పెట్టి నడుచుకుంటూ దువ్వపేట వైపు వెళ్తుండగా ఉదయం సుమారు 6.30 గంటల ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో రామశేషుపై విచక్షణా రహితంగా దాడి చేసి చంపేశారు. కత్తిని అక్కడ పడేసి పరారయ్యారు. దీనిపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరిపారు. తలకోల సుధాకర్‌రెడ్డి, అతని కుమారుడు రవీందర్‌రెడ్డి గ్రామం నుంచి పరారైనట్లు తెలియడంతో వారిపై నిఘా పెంచారు. వారిద్దరు ఆమదాలవలస రైల్వేస్టేషన్ వద్ద ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. తమ దెగుదలకు రామశేషు అన్ని విధాలా అడ్డొస్తున్నారనే హతమార్చామని చెప్పారు. ఇందుకు గాను ప్రొద్దుటూరుకు చెందిన మల్లెల వెంకట సుబ్బారెడ్డితో రూ.4లక్షలు కిరాయికి ఒప్పందం చేసఉకొని సుమారు 2 నెలల పాట ఆయన్ను వారిని షెడ్డులోనే ఉంచి అవకాశం కోసం చూశారు. కానీ రామశేషు ఎప్పుడూ మందీ మార్బలంతో ఉండడంతో చంపడం వీలుపడకపోవడంతో ఇంకొకరు ఉండాలని భావించారు. గారమండలం సుంకర పాలెం గ్రామానికి చెందిన సావాడ శ్రీనుతో కిరాయి మాట్లాడుకున్నారు. సుమారు 10 రోజుల పాటు రెక్కీ చేసి పథకం ప్రకారం రవీందర్‌రెడ్డి, సావాడ శ్రీను, సుబ్బారెడ్డి కలిసి హత్య చేశారు. వీరితో పాటు సుదాకర్‌రెడ్డిలను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

# మహిళలకు పెద్దపీట వేస్తున్న జగన్ ప్రభుత్వం

## ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష





కడప, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

వేసి సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించ డం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. ఆదివారం సాయంత్రం నగరంలోని 30/2 వ డివి జన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్. మహమ్మద్ షఫీ ఆధ్వ ర్యంలో సెవెన్ రోడ్స్ సచివాలయం- 4 పరిధిలోని గుంత బజార్, మంజు మియా పార్క్ వద్ద గల పలు వీధులలో ని వ లు ప్రాంతాలలో పర్యటన. 72 వ రోజున "గడప గడపకు మ న ప్రభుత్వం" కార్యక్రమం ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషాకు పూలమాలలతో సత్కరించి, శాలువాను కప్పి, బాణ సంచాతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఉపము ఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మంజుమియా పార్కవద్ద నుండి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ షేక్. మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నందులకు అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అం జాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సం క్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్య మంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్‌రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 30/2 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, మున్సిపల్ డి ఈ వేణుగోపాల్, వైకాపా నాయకులు డాక్టర్ సోహైల్ అహ మ్మద్, కాల్ టాక్స్ హాఫీజుల్లా, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ ఆర్ఐ తోట కృష్ణ, పసపులేటి మనోజ్ కుమార్, మజహర్ అలీ ఖాన్, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, పసుపులేటి రాజేశ్వరి, నరాయనమ్మ, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు శివ కోటి రెడ్డి, బండి ప్రసాద్, నాగేంద్ర, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బాలరాచపల్లె హైలెవల్ బ్రిడ్జికి

# పొంచి ఉన్న ముప్పు

- సమీపంలోనే ఇసుక తరలింపు
- ఇష్టారాజ్యంగా చెయ్యేరునదిలో ఇసుక తవ్వకాలు



రాజంపేట అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త

రాజంపేట - రాయచోటి రహదారిలో బాలరాచపల్లె ఇసుక క్వారీలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారు. మైనింగ్ నిబంధనలకు తూట్లు పొడిచి ఇసుకను తరలిస్తున్నారు. దీంతో చెయ్యేరు నదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జికి ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైలెవల్ బ్రిడ్జికి 100 మీటర్ల లోపే ఇసుకను భారీ యంత్రాలతో తరలిస్తున్నారు. చెయ్యేరునదిలో వరద ప్రవాహం రాకముందు బ్రిడ్జికి సుమారు అర్ధ కిలోమీటరు నుంచి కిలోమీటరు వరకు తవ్వకాలను నిర్వహించేవారు. అందుకు గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశారు. గత 10 రోజులుగా చెయ్యేరునదిలో ప్రవాహం కొంతమేరకు ప్రవాహం పెరగడంతో ముందు ఏర్పాటు చేసిన రహదారిపై వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారింది. దీంతో గుత్తేదారు ప్రధాన రహదారికి అతి సమీపంలోను, బ్రిడ్జికి దగ్గరగాను ఇసుక తవ్వకాలను నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతం నుంచి ఇసుకను తరలించడం సులభం కావడంతో పాటు త్వరగా తరలించేందుకు అనువుగా ఉండడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. మైనింగ్ అధికారులు, నీటిపారుదలశాఖ అధికారులు క్వారీలో ఇసుక తవ్వకాలను పరిశీలించి హైలెవల్ బ్రిడ్జికి ప్రమాదం వాటిళ్లకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం...!




కడప, డిసెంబర్ 18, ప్రభాతవార్త

- ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- సంపూర్ణ పారిశుధ్యమూ లక్ష్యంగా ఇంటింటా చెత్తసేకరణ
- జిల్లాలో పకడ్బందీగా అమలవుతున్న జగనన్న స్వచ్ఛ సంకల్పం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని అమలు చేస్తూ....ప్రతి గ్రామాన్ని పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడం జరుగుతోంది. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతిరోజు ఉదయం క్రమం తప్పకుండా చెత్త సేకరిస్తున్నారు. ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం( జెఎస్ ఎస్) పగడ్బందీగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తోంది. ఇందుకు పంచాయతీ అధికారులు, సిబ్బంది జగనన్న స్వచ్ఛ సంకల్పం లక్ష్యసాధన దిశగా చెత్త సేకరణ కార్యక్రమాలు పక్కాగా అమలు చేస్తున్నారు. క్లాప్ మిత్రులు ఒక్క ఇల్లు కూడా వదలకుండా ప్రతి ఇంటినుండి తడి,పొడి చెత్త వేరువేరుగా సేకరించి అక్కడి నుంచి (ఎస్ డబ్ల్యు పిసి), చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలిస్తున్నారు.

### చెత్తబండి వచ్చిందోయ్...ః

జిల్లాలో చెత్త సేకరణ రిక్షాలకు లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసుకొని నిద్ర లేవగానే ఉదయం 6 గంటలకే క్లాప్ మిత్రలు చెత్త బండి వచ్చిందోయ్....! అంటూ ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా



తీసుకొని చెత్త రిక్షాల ద్వారా ఎస్ డబ్ల్యు పిసి షెడ్లకు తరలించడం జరుగుతోంది. ఇలా.... క్లాప్ మిత్రలు సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యంగా పని చేస్తూ జగనన్న స్వచ్ఛ సంకల్పం లక్ష్య సాధన దిశగా ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారు. అన్నమయ్య జిల్లాలోని 30 మండలాలలో 501 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం ద్వారా ఇంటింటి నుండి సేకరించిన తడి పొడి చెత్తను స్థానికంగా





ఏర్పాటుచేసిన ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలకు తరలించడం జరుగుతోంది. జిల్లాలో 62 చెత్త తరలింపు వాహనాలు, 1333 ట్రైసైకిళ్లు, 439 ఫాగింగ్ యంత్రాలు, 284 ఇన్సినిరేటర్లు, 318 హై ప్రెజర్ టాయిలెట్ క్లీనర్లు, 1263 మంది క్లాప్ మిత్రలు, పనిచేస్తున్నారు.

జిల్లాలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. షెడ్ వద్ద అవసరమైన అప్రోచ్ రోడ్డు, నీటి వసతి విద్యుత్తు, మరుగుదొడ్డి, మరియు ఫెన్సింగ్ ఏర్పాటుకు గ్రామ పంచాయతీల ద్వారా చర్యలు చేపడుతున్నారు. షెడ్ వద్ద చెత్తను వేరు చేయడం, తడి చెత్త నుండి నాణ్యమైన వర్మి కంపోస్టు తయారుచేసి కేజీ 8 రూపాయలు చొప్పున స్థానిక రైతులకు మరియు ఇతర ఏజెన్సీ వారికి అమ్మడం జరుగుతోంది. వర్మీ కంపోస్టు విశిష్టతను మరియు వినియోగ విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలను పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఏర్పాటుచేసిన (జెఎస్ఎస్) యాప్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతోంది. ఈ మొబైల్ యాప్ నందు ప్రతిరోజు గ్రామ పంచాయతీలలో క్లాప్ మిత్రుల హాజరు వివరాలు, గృహాల సంఖ్య, సేకరించిన తడి పొడి చెత్త పరిమాణం, తదితర వివరాలు ఈ యాప్ నందు అప్లోడ్ చేయడం జరుగుతోంది.

(మిగతా IIవ పేజీలో)

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

- రామాలయ రాజగోపుర నిర్మాణ పూజలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



గాలివీడు.డిసెంబర్ 18 ప్రభాతవార్త

దైవచింతనతో మానసిక ప్రశాంతత పొందవచ్చని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గాలివీడు గేట్ వద్ద జరిగిన రామాలయ మూడంతస్తుల రాజగోపుర నిర్మాణ భూమిపూజలో వేద పండితులు నాగఫణికిషోర్ శర్మ ఆద్వర్యంలో ఆయన భూమి పూజ చేశారు. రామాలయం మూడంతస్తుల రాజగోపురం నిర్మాణాలకు 42లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి త్వరతగతిన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు విశేష కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి మండల ప్రజలు, భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవనంతో మానవ సంబందాలు కోల్పోతున్న తరుణంలో దేవాలయాల నిర్మాణం, ఉత్సవాలు వెల రసి గ్రామీణ, పట్టణ ప్రజలకు సుఖసంతోషాలు ఐక్యతకు దోహద పడుతాయని హితువు పలికారు. కార్యక్రమంలో ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుబూషణ్‌రెడ్డి, మండలఅధికారులు తహశీల్దార్ దైవాదీనం, ఎంపిడివో శేఖర్ నాయక్, ఎస్ఐ మొహిద్దీన్, వైఎస్సార్‌సిపి నాయకులు నాగభూషణ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కసిరెడ్డి శివారెడ్డి, పరుశురామ్, గోపిరెడ్డి నరసా రెడ్డి, విశ్వ నాథరెడ్డి, సర్పంచ్‌లు దీప్తి, వెంకటాద్రి, చెన్నకేశవరెడ్డి, మాజీ ఎంపిటిసి చిన్నరెడ్డెప్ప, ఎంపిటిసి శ్రీనివాసులు, వాటర్ షెడ్ ఛైర్మన్ రమణారెడ్డి పాల్గొన్నారు.



వార్త



## సర్వజన సౌఖ్యం కోసమే ఏసుక్రీస్తు జననం

– మేడం గ్లోరీ

తంబళ్లపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:



ఈ సమాజంలోని కుల, మత, ప్రాంత బేధాలు లేని ప్రతి ప్రాణి సర్వజన సౌఖ్యం కోసమే ఏసు క్రీస్తు జననం సంభవించినట్లు మేడం గ్లోరీ ఉదాహరించారు. ఆదివారం తంబళ్లపల్లె సీఎస్ఐ చర్చిలో పాస్టర్ దీన జనార్దనుడు ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్లోరీ మేడం ఆధ్వర్యంలో స్త్రీల మైత్రి సభ్యులు కుటుంబ ప్రార్థనలు మరియు సంఘ పరిచర్యలో ముందుండి క్రీస్తుకు దగ్గరగా సాక్షులుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోర్తు సంస్థ సభ్యుల నరసింహులు, లైఫ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, ఆశా కార్యకర్తలు రామలక్ష్మి, గీత, సుజాత, సుదాకర్, శంకరమ్మ, భారతి, వసంతమ్మ, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రుణాలు మంజూరు చేయాలి

– ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు దళిత నాయకుల వినతి

ఓబులవారిపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:



దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి లేదని రాష్ట్ర దళిత నాయకులు మాలమహానాడు ఉపాధ్యక్షుడు లింగం సంజీవ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీకి సంబంధించిన సబ్సిడీ రుణాలు ఏ ముఖ్యమంత్రి అందించకుండా, అమలు చేయకుండా లేరని ప్రస్తుత ప్రభుత్వం దళితులకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ లేకుండా 28 సబ్సిడీ పథకాలు ఎత్తివేయడం పట్ల దళితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన విమర్శించారు. దళితులకు ఈ ప్రభుత్వంలో తీరని అన్యాయం జరుగుతోందన్నారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ చొరవ తీసుకొని సీఎం జగన్ దృష్టికి ఎస్సీ సబ్‌ప్లాన్ పునరావృతం చేసి ఎస్సీ రుణాలు యథావిధిగా అమలు జరిగేలా చొరవ చూపాలని ఆయన తెలిపారు. అదే తరహాలో పలువురు దళిత నాయకులు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రుణాలు ఎత్తివేయడం దళితులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. అన్ని విధాలా ప్రభుత్వానికి ఎస్సీలు అండగా ఉండడంతో పాటు అధిక ఓటు బ్యాంకు కలిగిన ఎస్సీలు వైసీపీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూనే ఉన్నారని కావునా ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఏమవుతున్నాయని అర్హులకు రుణాలు ఇచ్చి దళితులను పారిశ్రామికవేత్తలుగా దళిత అభివృద్ధికి కృషి చేయాల్సిన ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని పలువురు విమర్శించారు. సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు చౌడవరం సుబ్బనరసయ్య, పలువురు ఎస్సీ, ఎస్టీ దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పలువురు నాయకులు

బద్వేలు అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త :



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం ఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మ, శీనయ్యల కుమార్తె వివాహ వేడుకతో పాటు, రాఘవేంద్ర గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మడకలవారిపల్లె ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉరిమి సుబ్బారావు, సతీమణి సునీతల కుమార్తె వివాహ వేడుకతో పాటు పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, ఆడా ఛైర్మన్ సింగసాని గురుమోహన్, వైఎస్సార్ సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి, స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి, పశు గణాభివృద్ధి సంస్థ కమిటీ ఛైర్మెన్ రొండా మాధవరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు యర్రగొల్ల గోపాలస్వామి, రాచపూడి సాయికృష్ణ, వైసీపీ నాయ కులు బిజివేముల రామసుబ్బారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు వంకెల పోలి రెడ్డి, యద్దారెడ్డి, యర్రంరెడ్డి, అందూరి రామకృష్ణా రెడ్డి, స్టేట్ డైరెక్టర్ అల్లా బ కాష్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వైసీపీ నాయకులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, డిసి యువసేన అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ కడప పార్లమెంటరీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి చాపాటి సాయి నారాయణ రెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు.

## వేగవంతమైన సేవలందిస్తున్నాం

కడప కార్పొరేషన్, డిసెంబరు 18, ప్రభాతవార్త:



భారతదేశంలో అత్యధిక వారంటీలతో వేగవంతమైన సేవలతో శరవేగంగా దూసుకుపోతున్నా అమరాన్ తాజాగా అడ్వాన్స్‌డ్ స్టాంప్ గ్రిడ్ టెక్నాలజీని (ఏఎస్‌జీ) ప్రవేశపెట్టిందని అమర్ రాజజా బ్యాటరీ కంపెనీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ ధనుంజయ రామారావు వెల్లడించారు. ఆదివారం కడప మానస హోటల్‌లో జరిగిన అమరాన్ జిల్లా డీలర్ల వార్షిక సమావేశానికి ముఖ్య అతితులుగా నేషనల్ హెడ్ మనీష్ తులీ, రీజనల్ మేనేజర్ నారా చెంగలరాయ నాయుడులు హాజరై ప్రసంగించారు. ఏఎస్‌జీ టెక్నాలజీ వలన 30 శాతం బ్యాటరీ జీవిత కాలం పెరగడంతో పాటు సీపీఏ పెరుగుతుందన్నారు. దీంతో వినియోగదారులకు అత్యధికంగా 72 నెలలు వారంటీ ఇస్తున్నామన్నారు. భారత్ నుంచి ప్రపంచంలో 42 దేశాలకు 70 శాతం ఎగుమతి చేసిన ఘనత అమరాన్‌దే అన్నారు. దేశంలోని అమ్మే ఆటోమోటీవ్ బ్యాటరీలలో రెండో అతి పెద్ద కంపెనీగా చరిత్ర సృష్టించిందన్నారు. కంపెనీ ఏపీ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు, కంపెనీ రాష్ట్ర సర్వీస్ మేనేజర్ నాగుల్ ఆజాద్‌లు మాట్లాడుతూ కంపెనీ ప్రగతిని, టెక్నాలజీని వివరించారు. సర్వీసు పరంగా మార్పులు వస్తున్నాయని తెలిఏపారు. ఆన్‌లైన్ వారంటీ రిజిస్ట్రేషన్ విధానం కూడా అమలవుతుందన్నారు. కార్యక్రమానికి అమరాన్ సంఘం అధినేత దొరబాబు, బీఎస్ఓఎం నాగుల్ ఆజాద్, అమరాన్ ఏరియా సేల్స్ ఎగ్జిక్యూటీవ్ దనుంజయ రామారావు, సర్వీసు ఇంజినీరు పి.గోవర్ధన్, జిల్లా నలుమూలల నుంచి వచ్చే డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరువైపులా వడ్డెరలే బలిపశువులు

–వడ్డెర విద్యావంతుల రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం

రాయచోటి.డిసెంబర్ 18 ప్రభాతవార్త



శుక్రవారం గుంటూరు జిల్లా మాచర్లలో జరిగిన అల్లర్లలో ఇరువైపులా వడ్డెరలపైనే కేసులు నమోదు కావడం దురదృష్టకరమని వడ్డెర విద్యావంతుల రాష్ట్ర కన్వీనర్ కుర్రపోతుల జీవానందం ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వరకు రాయలసీమ జిల్లాలకే పరిమితమై ఇలాంటి దుష్ట సంస్కృతి రాష్ట్రమంతటా ప్రాకడం క్షమించరాదని ఆయన అన్నారు. రాయలసీమ జిల్లాలో ఏ రాజకీయనాయకుడైనా గడపదాటి బయట తిరగాలంటే నమ్మకమైన వ్యక్తిగత అంగరక్షకులను నియమించు కోవడం ఆనవాయితిగా వస్తున్నదని, అలాంటి అంగరక్షకుల్లో వడ్డెరలే ఎక్కువగా ఉంటారు. ఎందుకంటే వడ్డెర జాతిలో శారీర దారుఢ్యంతో పాటు ధైర్యం తెగువ, నమ్మితే ప్రాణత్యాగానికైనా వెనుకాడని మిలిటెంటు స్వభావం ఉన్నందు వల్ల, అంతేకాదు పూర్వం నుంచి బావుల తవ్వేటప్పుడు బండరాళ్లు బయటపడితే వాటిని పేల్చి పగలగొట్టడంలో వడ్డెరలు సిద్ధహస్తులని అన్నారు. కనుకనే రాయలసీమలో రాజకీయనాయకులు వడ్డెరలను అడ్డుపెట్టుకుని బాంబుల సంస్కృతికి పునాది రాళ్లుగా వడ్డెరలనే వాడుకున్నారని, అంతటితో ఆగకుండా ప్రతి పోలింగ్ బూతులోనూ వడ్డెరలను ఏజెంట్లుగా నియమించుకుని వారి ఫ్యాక్షన్ రాజకీయాలకు పావులుగా వాడుకున్నారని ఆయననాన్నరు. ప్రొద్దుటూరులో హత్య, ప్రతిపక్ష నాయకులపై దాడి, ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలపై దాడులు, నిన్న మాచర్ల విధ్వంసం, మొన్న కుప్పం అల్లర్లు, ఇలా ప్రతి దాడిలోనూ వడ్డెరలను ముందుపెట్టుకుని తమ అస్థిత్వ రాజీకీయాలు నడుపుతున్న రాజకీయ నాయకుల అసలు రంగును తెలుసుకోలేని వడ్డెర కుటుంబాలు నాయకుల క్షుద్రరాజకీయాలకు బలైపోతున్నాయని వాపోయారు. తాము కూలికి విషం తాగుతూన్నామని తెలుసుకునేలోపు వడ్డెర కుటుంబాలు చిన్నాభిన్నమై పోతున్నాయని, ఇలాంటి సంఘటనలను ప్రేరేపిస్తున్న రాజకీయ నాయకులను ప్రజల ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని ఆయనన్నారు. ఇప్పటికైనా వడ్డెరయువత మేలుకుని రాజకీయ నాయకుల విష కౌగిలినుంచి బయటపడకపోతే జాతి మనుగడకే ప్రమాదం తప్పదన్నారు.

## ఇంధన పొదుపు అందరి బాధ్యత

బద్వేలు రూరల్, డిసెంబరు 18 ప్రభాతవార్త :

ఇంధన పొదుపు అందరి బాధ్యత గ్రీన్ లైఫ్ ఆర్గనైజేషన్ ఛైర్మెన్ వెంకట కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా పలు పాఠశాలల్లో ఇంధన పొదుపుపై అవగహన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంధన పొదుపు ఆవశ్యకతను 2001 లో వివిధ దేశాలలో ప్రభుత్వాలు గుర్తించాయని, అప్పటి నుండి ఇంధన పొదుపు పై ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు, బొగ్గు అంతరించిపోతుందని, ఆయిల్ నిల్వలు తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు. ఇంధన పొదుపు చేయకుంటే భావితరాల భవిష్యత్తు ఇబ్బందికరంగా మారుతుందని, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఇంధన పొదుపుపై వివిధ అంశాలు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించినట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా నేటి తరానికి యువతే మార్గదర్శకమై నిలుస్తారని భావనతో విద్యార్థులకు వివరించినట్లు, ప్రతి యేటా డిసెంబరు 14 నుండి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొనడం జరిగింది. ఇంధనాన్ని వృధా చేస్తే పర్యావరణం కూడా దెబ్బతింటుందని, సోలార్ విధానంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని విద్యార్థులకు సూచించినట్లు, విద్యార్థులకు పొదుపు చేసే విద్యుత్‌ను ఉత్పత్తి చేసే విధంగా సోలార్ విధానంపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులురెడ్డి, మునెయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

### గౌతమ బుద్ధుడు

గౌతమ బుద్ధుడి అసలు పేరు స్దిద్ధార్థుడు. ఇతడు కపిలవస్తు రాజ్యానికి చెందిన శాక్య వంశీయుడు. తండ్రి శుద్ధోధనుడు, తల్లి మాయాదేవి(మహామాయ),సిద్ధార్థుడు క్రీ.పూ. 563లోప్రస్తుత నేపాల్‌లోని లుంబినీవనంలోజన్మించాడు.తల్లి మరణం తో సవతి తల్లి ప్రజాపతి గౌతమి వద్ద పెరిగాడు. చిన్న తనంలోనే ఆధ్యాత్మిక చింతనలను అలవర్చుకున్నాడు. 19వ ఏట యశోధరను వివాహం చేసుకున్నాడు.

## ఆనంద నిలయంలో సెమీ క్రిస్మస్ సంబరాలు

బద్వేలు అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త :



పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో ముందస్తు క్రిస్మస్ (సెమీ క్రిస్మస్) వేడుకలను బ్లెస్సింగ్ చర్చీ సంఘస్తులు రెవ. వీరదాసరి భాస్కర్, సునీతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి హాజరై కేక్ కట్ చేసి అనాథ వృద్ధులకు పంచిపెట్టారు. అనంతరం కమీషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులకు ప్రీతికరమైన పండుగ సెమీ క్రిస్మస్ పండుగ అని, ఆనంద నిలయంలో పలువురు అనాథ వృద్ధుల మధ్య సెమీ క్రిస్మస్ సంబరాలను ముందస్తుగా జరుపుకోవడం సంతోషకరం అన్నారు. అనంతరం ఫాదర్ వీరదాసరి భాస్కర్ మాట్లాడుతూ మానవుల జీవితాలలో వెలుగులు నింపడం కోసమే ప్రభువు ఈ లోకాన జన్మించారన్నారు. నీకు రెండు అంగీలు ఉన్నచో ఒకటి నీ పొరుగు వారికి ఇమ్ము అన్న క్రీస్తు మాటను అంగీకరించి నిరాశ్రయులైన వృద్ధుల పట్ల కణికరం, జాలి, ప్రేమను చూపాలన్నారు.కార్యక్రమంలో మెప్మా సిటీ మేనేజర్ అయ్యవారయ్య, వీరదాసరి క్రిష్టఫర్, దాసరి శ్రీను, బ్లెస్సింగ్ చర్చీ సంఘస్తులు, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాయచోటి యండపల్లెకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాక

రాయచోటి రూరల్, డిసెంబర్ 18ప్రభాతవార్త:

సోమవారం ఉదయం 9 గంటలకు రాయచోటి మండలం యండపల్లె గ్రామం భైరవగుట్ట కాలభైరవ స్వామి ఆలయం వద్ద కళ్యాణమండపం నిర్మాణానికి భూమిపూజకు మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి హాజరవుతారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశ కార్యక్రమాలకు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, విప్ కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, జడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమరనాథరెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు.

## ఆరెమ్మకు నాయీబ్రాహ్మణుల ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని నాయీ బ్రాహ్మణుల ఆరాధ్య దేవత, ఇలవేల్పు ఆరెమ్మకు స్థానిక నాయీ బ్రాహ్మణులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నాయీ బ్రాహ్మణులు తమ ఇలవేల్పు అయిన పెద్ద ఆరెమ్మకు పెద్దఎత్తున తరలివచ్చి సిద్దారెడ్డిగారి పల్లెలోని ఆలయంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా పాలాభిషేకం, దూపదీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, మంగళవాయిద్యాలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరెమ్మ పూజా కార్యక్రమాలకు మండలంలోని నాయీ బ్రాహ్మణులు, మహిళలు పెద్దఎత్తున హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.

## పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం...!

(మొదటి పేజీ తరువాయి)

మరియు ప్రజలు పారిశుద్ధ సమస్యలను ఉన్నతాధి కారులకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం (జేఎస్ఎస్) సిటిజన్ యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ యాప్ ను ఏ సిటిజన్ అయిన డౌన్లోడ్ చేసుకొని వారి ప్రాంతాలలో ఉన్న పారిశుద్ధ సమస్యలను ఈ యాప్ ద్వారా అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించుకోవచ్చు. జిల్లాలో ఇప్పటివరకు 4 లక్షల మంది వినియోగదారులు ఈ సిటిజన్ యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది.

### సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యంగా చెత్తసేకరణ

అన్నమయ్య జిల్లాలో సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యంగా చెత్త సేకరణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. గ్రీన్ అంబాసిడర్లు గ్రామాలలో తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించి చెత్త సేకరణ రిక్షాల ద్వారా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లకు తరలిస్తున్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్ట్ ఎరువులు తయారుచేసి తద్వారా వచ్చే ఆదాయంతో గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతోంది. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమం, ఈ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నాము. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని వంద శాతం అమలు చేయడం వల్ల ప్రతి గ్రామం సంపూర్ణ అభివృద్ధి చెంది ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారన్నారు.లిజిల్లా కలెక్టర్ గిరీష పిఎస్‌లి

### ప్రజలు ఆరోగ్యకరమైన పరిసరాల్లో గడపాల్నదే జగనన్న సంకల్పం

ప్రజలు ఆరోగ్యకరమైన పరిసరాల్లో ఆహ్లాదంగా గడపాలన్నదే 'జగనన్న స్వచ్ఛ సంకల్పం' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని... ఆ లక్ష్య సాధన దిశగా అన్ని గ్రామ పంచాయితీలలో క్లాప్ మిత్రాలు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాలు పక్కాగా, నిర్వహించడం జరుగుతోంది. ఇళ్ల పరిసర ప్రాంతాలలో చెత్త దిబ్బలు ఉండకూడదని, అదేవిధంగా గ్రామాలలో హాట్ స్పాట్ లు గుర్తించి వెంటనే శుభ్రం చేయిస్తున్నాము. తడి, పొడి చెత్తలను గృహంలోనే వేరు చేసి క్లాప్ మిత్రులకు అందజేసేలా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోంది. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని ఈఓపిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు.

పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు ఉదయం 6 గంటలకే ఫీల్డ్ లోకి వెళ్లి తడి, పొడి చెత్త సేకరణ పనులను పర్యవేక్షించి అందుకు సంబంధించిన ఫోటోలు ఆన్లైన్లో అప్లోడ్ చేయడంతో పాటు డేటా ఎంట్రీ కూడా చేయడం జరుగుతోంది.

జిల్లా పంచాయతీ అధికారిని మిద్దింటి ధనలక్ష్మి

## ఎమ్మెల్సీ రిజర్వేషన్‌పై ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు వినతి

కడప కార్పొరేషన్, డిసెంబరు 18, ప్రభాతవార్త:



జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో కడప స్టేట్ గెస్ట్ హౌస్ లో ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను కలిసి ఎమ్మెల్సీ ఉద్యోగ, ఉపాధ్యాయ సీట్లలో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని ఆ సంఘం నాయకులు కోరారు. అలాగే 1998 మెమో ప్రకారం చర్చికి వెళ్లే వారి ఎస్సీ సర్టిఫికెట్లు రద్దు చేసి మెమోని రద్దు చేయించాలని, చర్చికి వెళ్లినంత మాత్రాన క్రైస్తవులు కారని, ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ఈ ప్రయత్నం తొలగించాలని వినతిపత్రాన్ని అందించారు.కార్యక్రమంలో పల్లెకొండ సంపత్, శ్యాంసన్, వినోద్, చైతన్య, బందెల రామాంజనేయులు, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు పాల్గొన్నారు.

## గంగాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి



అత్యంత ప్రాచీన ఆలయాలలో గంగాపురం చెన్నకేశవ స్వామి ఆలయం ఒకటి. ఇక్కడి మూలవిరాట్టు శంఖం, చక్రం, గద, కమ లాలను ధరించి భక్తులకు సాక్షాత్కరిస్తాడు. కృత యుగంలో ఒక విష్ణుభక్తుడు స్వామి కోసం తపస్సు చేయగా ఆయన తపస్సుకు మెచ్చిన విష్ణుమూర్తి ప్రత్యక్షమై ఏం వరం ఆవాలో కోరుమంటాడు. ఆ భక్తుడు 'నేను ఒక దేవాలయాన్ని నిర్మించాలను కుంటున్నాను. అందులో మీరు చెన్నకేశవ్వడిగా కొలువ్వదీరి నన్ను అనుగ్రహించమని' వేడుకున్నాడు. అందుకు విష్ణుమూర్తి కొలువ్వదీరేందుకు సమ్మ తిస్తాడు. ఆలయ నిర్మాణం పూర్తికాగానే ఆ భక్తుడు ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చులను లెక్కిస్తాడు. దాంతో ఆగ్రహించిన విష్ణుమూర్తి దేవ శిల్పులను పిలిచి మరో ఆలయాన్ని కట్టమని చెప్పి, అందులో చెన్నకేశవ్వడు స్వయంభూగా వెలసి పూజలందు కుంటున్నాడు. ఆ ఆలయమే నేటి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపురంలోని లక్ష్మీ చెన్నకేశవ ఆలయం. గంగాపురం చాళుక్య చక్రవర్తుల ఉపరాజధానిగా వెలసింది. క్రీ.శ. 11వ శతాబ్దంలో ఈ గ్రామాన్ని త్రైలోక మల్లకేశవపురంగా పిలిచేవారని పశ్చిమ చాళుక్య శాసనాల ద్వారా తెలుస్తున్నది.పశ్చిమ చాళుక్య రాజు మొదటి త్రైలోక్యమల్ల సోమేశ్వరుడు గంగాపురంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయాన్ని పునర్నిర్మించాడు. పశ్చిమ చాళుక్య రాజులు వైజయంతి పురాన్ని రాజధానిగా, గంగాపురాన్ని రెండో రాజధానిగా చేసుకుని పాలించారు. బాదామి చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు, రాష్ట్రకూట వంశీయుల కాలం, కందూరు చోడుల కాలంతోపాటు కాకతీ, గోన, మల్యాల, పద్మనాయకాది రాజవంశీయుల పాలనలో గంగాపురం ప్రముఖ పట్టణంగా వెలుగొందింది. క్రీ.శ.1091 సంవత్సరం నాటికే లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం ప్రసిద్ది.

## జీర్ణక్రియ పెంపొందించే యోగాసనాలు



ఆరోగ్య వంతమైన జీవన విధానానికి మంచి జీర్ణవ్యవస్థ ఒక మూలస్తంభం. జీర్ణవ్యవస్థ సరిగ్గా ఉంటే అజీర్తి, కడుపు నొప్పి, పుండ్లు, మొటిమలు, కురుపులు, కడుపు ఉబ్బరం వంటి భౌతికరోగాలన్నీ మన దరిచేరవ్వ.

అజీర్తి బాధలు:

ఎక్కువగా తినటం, సరైన వేళకు భోజనం చేయకపోవటం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవనవిధానం, ఇవి అజీర్తికి కొన్ని కారణాలు. సాధారణంగా అజీర్తిగా ఉన్నపుడు మనం భోజనం మానివేస్తుంటాం లేదా ఏంటాసిడ్ మాత్రలు వేసుకుంటాము. ఈ విధానాలు సరైనవే అయినా వాటి ఫలితం తాత్కాలికమే.

దీర్ఘకాలిక పరిష్కారం:

రోజువాఈ జీవనవిధానంలో సమూలమైన మార్పును తేవటం ఒకింత కష్టమే అయినా, మన జీర్ణవ్యవస్థను పెంపొందించటానికి, దానిక మరింత బలాన్ని చేకూర్చటానికి మనం కొన్ని చర్యలు చేపట్టవచ్చు. మన శరీరాన్ని అత్యున్నత స్థాయికి తీసుకురావటానికి యోగాను మించింది లేదు. ఏ విధమైన దుష్ప్రభావాలూ లేనిది, కాలపరీక్షకు తట్టుకుని నిలబడినదీ అయిన యోగా మన దైనందిన జీవనవిధానంలో పెద్దమార్పులు చేయనక్కర్లేకుండానే మన శరీరాన ఇన సహజస్థితికి తెస్తుంది. ఈ క్రింద చెప్పబడిన సులభమైన యోగాసన పద్ధతులను పాటించటం ద్వారా మీ ఉదరకోశానికి తగినంత విశ్రాంతిని ఇచ్చి, జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచవచ్చు.

ఉష్ట్రాసనం: ఉష్ట్రాసనం మీ శరీరపు ముందరి భగాన్ని సాగదీసి, తద్వారా జీర ణ్ణక్రియను పెంపొందిస్తుంది. శరీరాన్ని తీరుగా చేసి, బహిష్టుసమయంలో వచ్చే ఇబ్బందులను తగ్గించటంలో సహకరిస్తుంది.

పవనముక్తాసం: ప్రేవ్వలను, ఇతర ఉదరభాగాలను మర్దనాచేసి, శక్తివంతంగా చేస్తుంది. శరీరంలో అధికంగా ఉన్న వాయువ్వను బయటకు పంపటం ద్వారా జీర్ణక్రియకు తోడ్పడుతుంది.



ధనురాసనం:

ఉదర కండరాలను సాగదీసి, బలంగా చేసి శరీరంలో ఒత్తిడిని నిర్మూలిస్తుంది. మలబద్ధకాన్ని, బహిష్టు వచ్చే అసౌకర్యాన్ని పోగొడుతుంది.

నౌకాసనం:

ఉదరకండరాలను బలంగా చేసి, జీర్ణక్రియను పెంపొందిస్తుంది. శరీరంలో పేరుకున్న ఒత్తిడిని నిర్మూలించి వీపుకు బలాన్నిస్తుంది.

సేతుబంధాసనం:

ఈ ఆసనం ఉదర కండరాలను ఉత్తేజపరచి జీర్ణక్రియలో తోడ్ప డుతుంది. ఉద్వే గాన్ని, ఒత్తిడిని, కుంగుబాటును తొల గించి, రక్తపోటును అదుపులో ఉంచు తుంది.

ఆరోగ్యం కోసం ఆయుర్వేదం:

యోగా చేస్తున్నపుడు మీ పరిపూర్ణ ఆరోగ్యం కోసం ఆయుర్వేదాన్ని మీ జీవన విధానంలో భాగంగా చేసుకోవటం మంచిది. మీ శరీరపు సహజమైన తత్వం సమతుల్యంగా కొనసాగటానికి మీ జీవనవిధానంలో చేయాల్సిన మార్పులను ఆయుర్వేదం మీకు తెలుపుతుంది. అంతే కాకుండా జబుబ్లను మౌలికంగా నిర్మూలించటానికి అవసరమైన జా'నాన్ని మీకు అందిస్తుంది. కేవలం జీర్ణకోశానికే కాక, యోగాసనాలు శరీరం మొత్తాన్ని ఆరోగ్యంగా ఉంచటానికి తోడ్పడతాయి. మీరు ఇతరత్రా వ్యాయామాలు ఏవైనా చేస్తున్నట్లయితే వాటితో యోగాను జోడించవచ్చు. ఇతర వ్యాయామాలలాగే యోగాసనాలు కూడా ఫలితాన్ని చూపటానికి కాస్త సమయం తీసుకుంటాయి. క్రమం తప్పకుండా సాధన చేయటం వలన జీర్ణక్రియ బాగుపడి, శరీరం తీరుగా తయారై, ఎటు పడితే అటు సులభంగా వంగగలదు. కాబట్టి ప్రతిరోజు ఒక అరగంట సమయం యోగాకు కేటాయించండి. జీర్ణవ్యవస్థను సక్రమంగా మలచుకోండి.

ముఖ్య విషయాలు:

భోజనానికి అరగంట ముందు, అరగంట తరువాత మంచినీరు తాగటాన్ని వాయిదా వేయండి.

రాత్రి భోజనం తేలిగ్గా తీసుకోండి.

భోజనం అయిన వెంటనే పడుకోవద్దు

క్రమం తప్పకుండా యోగసాధన చేయండి.

చెత్త తిండి, నూనెలు ఎక్కువగా ఉండే పదార్థాలు దూరంగా ఉంచండి. పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోండి.

– శ్రీశ్రీ రవిశంకర్

## ద్విచక్రవాహన చోదకుడి అరెస్ట్: ఎస్ఐ

### తొమ్మిది ద్విచక్రవాహనాలు రికవరీ

పెద్దమండ్యం డిసెంబర్ 18 ప్రభాతవార్త



కొంతకాలంగా ద్విచక్ర వాహనాలు చోరీ కానుండడంతో పోలీసులు నిఘాపెంచారు. రెండురోజుల క్రితం పెద్దమండ్యం బాలాజి హోటల్ వద్ద ద్విచక్ర వాహనం, వెలిల్లులో ఒకవాహనం చోరీ కావడంతో ఎస్ఐవెంకటేష్ కేసు నమోదు చేశారు. ఆదివారం పెద్దమండ్యం పెట్రోల్‌బంకువద్ద దామ్లానాయక్ తాండకు చెందిన రాజూనాయక్ (20)ని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ వియాన్ని డిఎస్పీ కేశప్ప, సిఐ సాధిక్ అలీలకు సమాచారం అందించారు. అతని వద్ద నుండి 7 వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితున్ని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఎవరివైనా వాహనాలు చోరీకి గురై ఉంటే సరైన రికార్డులను తీసుకు వచ్చి తీసుకు వెళ్ళాలని ఎస్ఐ తెలిపారు. 9440900718, 9440796720లు సంప్రదించాలని కోరారు.

## జూదరులపై కేసు నమోదు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

నలుగురు జూదరులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. సిఐ కథనం మేరకు వివరాలిలావున్నాయి. పట్టణంలోని కురవంకకు చెందిన నలుగురు వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు పోలీసులకు రహస్య సమాచారం రావడం జరిగింది. దీంతో సిఐ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని జూదరులను అదుపులోకి తీసుకొన్నారు. వారినుంచి రూ.4500లు స్వాధీనం చేసుకొన్నట్లు సిఐ తెలిపారు.

## వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

వివాహత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం నిమ్మనపల్లె మండలంలో చోటు చేసుకొంది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. నిమ్మనలప్లె మండలం మంగళంపల్లెకు చెందిన కళ్యాణ్ భార్య దీపిక(23) కూలిపనులు చేసుకొని జీవనం సాగిస్తున్నది. కళ్యాణ్ ఇటీవల వాహనాన్ని కొనుగోలు చేశాడు. దీపిక టాటాఏస్ వాహనాన్ని నడపగానికి ప్రయత్నించగా భర్త అడ్డుపడ్డాడు. దీంత మనస్థాపానికి గురై దీపిక ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకొన్న భర్త ఆమెను జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. నిమ్మనపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాయలసీమ ధర్మల్ పవర్‌స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

కురబలకోట, డిసెంబర్ 18 ప్రభాతవార్త :



ఏపికి చెందిన కడప జిల్లాలోని ఎర్రగుంట్లవద్ద ఉరన్న రాయలసీమ థర్మల్ పవర్‌స్టేషన్‌ను మిట్స్‌కళాశాల విద్యార్థులు సందర్శించారు. ఇందులో పవర్ ప్లాంటు ఏపి జెన్‌కో బొగ్గు ఆధారిత, పవర్ ప్లాంటును అక్కడి సిబ్బంది ఏఈ హరిబాబు విద్యార్థులకు పలు విషయాలను తెలియ జేశారు. విద్యార్థులు బాయిలర్, కూలింగ్‌టవర్స్, జనరేటర్ల పనితీరును పరిశీలించి థర్మల్ పవర్‌ప్లాంటు ఆపరేషన్, నియంత్రణ గురించి విద్యార్తులు తెలుసుకొన్నారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పవర్‌ప్లాంటు ప్రక్రియను గురించి విద్యార్థులకు నిర్వహించారు. సెంట్రల్ కంట్రోల్ రూములో థర్మల్ పవర్ పిఎల్‌సి నియంత్రణ వీక్షించారు. ఆచరణాత్మక అంశాలు ఉపయోగకరమైన సమచారం మెరుగైన వీజు వలై జేషన్ సందర్శన ద్వారా విద్యార్థులు అంతర్గత వాతావరణం, ప్లాంటు పని తీరుపై అంతర్ ఇంట్రాక్టీవ్ ఉండడంలో ప్లాంటులో ఏర్పాటు చేసిన వినూత్మ సాంకేతి కథను విద్యార్థులు నేర్చుకోవడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, అసోసియేట్ ప్రొపెసర్ డాక్టర్అరూల్ ట్రిబుల్‌ఈ విద్యార్థులు పాల్గొన్నారు.

## శుభ కార్యాలయాల్లో కిషోర్‌కుమార్‌రెడ్డి బిజి..బిజీ

కలికిరి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



మండలంలోని గ్రామాల్లో జరిగిన పలు శుభకార్యాలయాల్లో టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి హాజరై బిజి బిజీగా గడిపారు. మండలంలోని పల్లవోలు పంచాయితీలోని తన ముఖ్య అనుచరుడు తన డ్రైవర్ రెడ్డి తన కుమారునికి జరిగిన వివాహంలో కిశోర్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు. గుర్రంకొండ, రాయచోటిల్లో జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు కిషోర్‌కుమార్ రెడ్డి హాజరై నూతన వదూవరులనూ ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో తన అనుచరులైన నాయకులు, కార్యకర్తలతో పలు విషయాలపై మాట్లాడారు. ఆయన వెంటనే రాజంపేట పార్లమెంటు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ గజ్జలవాండ్లపల్లెలో స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్, కార్యదర్శి తిమ్మా రెడ్డి చొరవతో మంచినీటి సమస్య పరిష్కా రం అయింది. గ్రామంలోని మంచినీటి రక్షిత నీటి ట్యాంకు మరమ్మత్తులకు గురి కావడంతో ఆదివారం సర్పంచ్ స్పందించి ట్యాంకు మరమ్మత్తు పనులు చేపట్టారు. పైపులైన్లు మరమ్మత్తులు చేయిచండంతో నీటిసమస్య పరిష్కారం అయ్యింది. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అభినందనీయం

కేవి.పల్లె, డిసెంబరు 18 ప్రభాతవార్తః



మండలలోని కేవి.పల్లె పంచాయతీ దిగువవగళ్లలో నిర్మిస్తున్న నల్ల గంగమ్మ ఆలయ నిర్మాణానికి దాతలు అందిస్తున్న విరాళం అభినందనీయమని మండల జడ్పీటీసీ గజ్జల శతి, ఎంపీపీ ఈశ్వరమ్మ అన్నారు. ఆదివారం పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా దిగువవగళ్లకు విచ్చేసి నిర్మాణంలో ఉన్న నల్ల గంగమ్మ ఆలయాన్ని సందర్శించి రూ.20వేలు విరాలం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జయరామచంద్రయ్య, శ్రీనివాసులు, సురేంద్రరెడ్డి, మల్లికార్జున అహ్మద్‌బాషా, జిలానీ, మునీర్, షాజహాన్, సయ్యద్‌బాషా, మహేష్‌రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## రాక్షస పాలనకు చరమగీతం పాడుదాం

తంబళ్లపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అరాచక రాజ్య పాలనకు చరమగీతం పాడుదామని తంబళ్లపల్లె మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పంచాలమర్రి పంచాయతీలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్య క్రమం జరిగింది. ఈ సందర్బంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్తు, గ్యాస్, పెట్రోలు పెంచి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నా రని ప్రభుత్వం రాక్షస పాలనకు ముగింపు పలకాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి బేరి శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, తెదేపా యువత ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఐటీడీపీ అధ్యక్షుడు వినోద్, మాజీ సర్పంచ్ సుధాకర్, బూత్ లెవెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులు ర్యాలీ

మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్)పై ఆదివారం మున్సిపల్ కమీషనర్ ప్రమీళ ఆధ్వర్యంలో ఉద్యోగులు, సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి అవెన్యూరోడ్డు మీదుగా బెంగుళూరు బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండులో మానవహారం చేపట్టారు. ప్లాకార్డులు పట్టుకొని పారిశుద్ధ్యంపై నినాదాలు చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు పారిశుద్ధ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇండ్లవద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు ఇంటి యజమానులు, షాపు యజమానులు తడిపొడి చెత్తలను వేరు చేసి వాహనాలకు అందించాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా మున్సిపాలిటికి సహకరించాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుగా ఉన్నప్పుడే పట్టణ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ శిరీష, శానిటరీ సూపర్‌వైజర్ సురేంద్ర, గిరిధర్, ఆర్ఓ పల్లవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విఆర్ఎస్ఎస్ నాయకుల దీక్షకు టిడిపి సంఘీభావం

మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలంటూ విఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు ఆధ్వర్యంలో నాయకులు చేపడుతున్న రిలేనిరాహార దీక్షలకు ఆదివారం టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. టిడిపి తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్ తన అనుచరులతో కలసి రిలేనిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని మూడు రోజులుగా చిత్తూరు బస్టాండు వాల్మీకి సర్కిల్ వద్ద రిలే నిరాహారదీక్షలు చేపడుతున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వాల్మీకు లను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎస్‌టి జాబితాలో చేర్చాలన్నారు. బిసిలలో అట్టడగు బలహీనవర్గంగా, చాలా వెనుకబడి ఉన్న వాల్మీకులను వెంటనే ఎస్‌టిజాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బొగ్గిటి క్రిష్ణమూర్తి, నియోజకవర్గ అధ్యక్షులు పులిశ్రీనివాసులు, నాయకులు గంగరాజు, విజయ మోహన్, రవి, వెంకటరమణ, రామాంజులు, శంకరా, భాస్కరా, జయసింహ, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

## స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :



ఆభరణాలు తయారీలో దినదిన గండంగా జీవనం సాగిస్తున్న స్వర్ణకారులైన వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర స్వర్ణకారుల సంఘం కార్యనిర్వాహణ కార్యదర్శి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు అప్పినిపల్లి భాస్కరాచారి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆభరణాల తయారీలో అపర బ్రహ్మలుగా కీర్తి గడించిన స్వర్ణకార వృత్తిదారులు నేటికి ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆభరణాలు తయారీ, అమ్మ కాలలో కార్పోరేట్ కంపెనీలు విజృంభిస్తుండడంతో వృత్తిదారులు వీధిన పడ్డారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి స్వర్ణకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం వారికి అందిస్తామన్న సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ పనిముట్లు మంజూరు చేయడంలో మొండిచెయ్యి చూపడం వారికి శాపంగా మారిందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు

## ఉప్పరపల్లె ఆశ్రమంలో ఆరాధన..

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 18, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం ఉప్పరపల్లెలోని ఆశ్రమంలో ఆదివారం ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాతఃకాల పూజ, అభిషేకం, హనుమాన్ చాలీసా, మనాచీ, దాసబోధ పారాయణం, రామనామ భజన, తేరాక్షరి, రామ నామ జపం, గోపూజ, మహా నివేదన, మంగళహారతి నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## బిసిల శ్వేత పత్రం విడుదల చేయాలి

ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 18, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడున్నర సంవత్సరాలు అవుతున్నది ఏపీ జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు ఎటువంటి ఉపయోగం లేదని, వైసిపి ప్రభుత్వంలో. జగన్మోహన్ రెడ్డి 56 కులాలకు 56 కార్పొరేషన్ చైర్మన్ ఏర్పాటు చేసి వాటికి కులాల వారీగా 728 మంది స్టేట్ డైరెక్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ బీసీ కులాల చైర్మన్లకు నెలనెల జీతభత్యాలు ఇవ్వడము డైరెక్టర్లకి కూడా జీత బత్యాలు ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఈ చైర్మన్ డైరెక్టర్ల వల్ల బిసి లుగా ఉన్న ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని వారికి వైసిపి ప్రభుత్వం అగ్రకులాల వారికి కల్పించిన విలువ కూడా ఈ యొక్క చైర్మన్ లకు ఇవ్వలేదని, కావున జగన్మోహన్ రెడ్డి బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకోవడానికి పండిన పన్నాగమని ఇందులో బీసీలను ఎటువంటి ఉపయోగం లేని పదవులను ఇవ్వడం జరిగిందని, అది కూడా చైర్మన్ డైరెక్టర్ల పదవీ కాలం కూడా పూర్తి అయినదని,కావున వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ చైర్మన్ లకు డైరెక్టర్లకు ఎన్ని నిధులు కేటాయించారు ఎన్ని నిధులు బిసి ప్రజల కోసం ఖర్చు చేశారో వాటికి సంబంధించిన శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని టిడిపి బీసీ సెల్ స్టేట్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, లీగల్ సెల్ స్టేట్ ప్రధాన కార్యదర్శి గురప్ప యాదవ్, పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సిద్దయ్య,బీసీ సెల్ కార్యదర్శి నరసింహులు, పార్లమెంట్ ఎస్టీ ప్రధాన కార్యదర్శి. మణికుమార్, సుబ్బరాజు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా గుడిలో ప్రవచనాలు

పెద్ద తిప్పసముద్రం డిసెంబర్ 18, ప్రభాతవార్త



పిటిఎం శివాలయం ఆలయ నిర్వా హకుల నగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో బి.కొత్త కోటలో పట్టణంలో గల శ్రీ శిరిడి సాయిబాబ ఆలయంలో తెనాలి కి చెందిన పౌరాణిక సామ్రాట్ టీవీ విధ్వం సులు బ్రహ్మశ్రీ డా " నోరి నారాయణ మూర్తి చే ప్రవచనములు నిర్వహించారు. మొదట సనగరం పట్టాభిరామయ్య. ఆకుల మల్లికార్జున. శ్రీ షిర్డీ సాయిబాబ ఆలయ కమిటీ సభ్యులు తెనాలి నోరి నారాయణమూర్తికు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం శ్రీ షిర్డీ సాయిబాబ ఆలయంలో బి కొత్తకోట పట్టణంలోని భక్తులతో భక్తి రూపంలో వివిధ అంశాలకు సంబంధించిన ప్రవచనములు ఘనం గా బోధించారు. అనంతరం భక్తిశ్రద్దలతో భక్తులు ప్రత్యేక పూజలు జరుపు కున్నారు. అక్కడకు చేరిన భక్తులకు వేద పండితులు తీర్థ ప్రసాదాలను అంద జేశారు. కార్యక్రమానికి పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల సమక్షంలో తెనాలి బ్రహ్మశ్రీ డా " నూరి నారాయణమూర్తికు పూలమాలలతో దుశ్శాలవలతో సత్కరించారు. కార్యక్రమంలో పిటిఎం శివా లయం నిర్వాహకులు సనగరం పట్టాభిరామయ్య. ఆకుల మల్లికార్జున. శ్రీ షిర్డీ సాయిబాబ కమిటీ సభ్యులు. ఆలయ సేవకులు. భక్తులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు అన్నదానం

వేంపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త :

వేంపల్లె రాజీవ్‌నగర్ కాలనీలోని మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆదివారం అన్నదానం నిర్వహించారు. మల్లంగి పెద్దగంగిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా భ్యా మల్లంగి బయమ్మ ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గౌరీదేవి, స్నేహితారెడ్డి, కీర్తికరెడ్డి, బయపురెడ్డి, కేశవప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది

కడప ఏడురోడ్లు, డిసెంబరు 18, ప్రభాతవార్త:



కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అణగ దొక్కేందుకు కుట్రలు, కుతంత్రాలు పన్నుతోందని ధర్మ పరిచయ కమిటీ కన్వీనర్ సయ్యద్ బాబు భాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక మస్తాన్ వలీ వీధిలోని సీఐడబ్ల్యూఎస్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇందులో భాగంగా దళితుల రిజర్వేషన్లు రద్దు చేసేందుకు ప్రభుత్వం సంస్థలను కార్పొ రేటర్లకు అమ్మడం ప్రారంభించింది. మైనార్టీల లబ్ధి పొందే సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా రద్దు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలు ఏకమై ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు.

## ముస్లీం మైనార్టీలపె కేంద్ర ప్రభుత్వం కుట్ర

కడప ఏడురోడ్లు, డిసెంబరు 18, ప్రభాతవార్త:



స్థానిక మహారాజ ప్యాలెస్‌లో కార్వానే ఉర్దూ మూడో వార్షికోత్సవంలో కార్వానే ఉర్దూ సభ్యుల మాజీ డీసీసీ అధ్యక్షులు షేక్ నజీర్ అహ్మద్, కార్వానే ఉర్దూ అధ్యక్షులు సయ్యద్ ఖాన్, ఎస్‌కే నసీరుద్దీన్ ప్రసంగిస్తూ ఉర్దూ భాష అభివృద్ధి గురించి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని కేంద్ర ప్రభుత్వం ఉర్దూను పూర్తిగా తొలగతించాలని ప్రయత్నిస్తున్నదని అందులో భాగంగా స్కాలర్‌షిప్పులు, ఫెలోసిప్పులు రద్దు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉర్దూ భాషను రెండో అధికార భాషగా ప్రకటించిందే కానీ అమలుకు తీసుకు రాలేదన్నారు. అనంతరం జనరంజకంగా ఉర్దూ కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో హుసేనీ బాషా, సాహమీరి, ప్రొఫెసర్ సత్తార్ సాహిర్, మహ్మద్ అలీ బాగ్దాది, తెదేపా నాయకులు అమీర్‌బాబు, జిలానీబాషా, వైసీపీ నాయకులు డా.సొహైల్ అహ్మద్, చాలా మంది కవులు పాల్గొన్నారు.

## సమైక్యతకు మారుపేరు అష్వఖుల్లాఖాన్, పండిత్ రాంప్రసాద్ బిస్మిల్

కడప ఏడురోడ్లు, డిసెంబరు 18, ప్రభాతవార్త:



స్థానిక జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం కార్యాలయంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా చేతుల మీదుగా యువ స్వాతంత్ర్య సమరయోధులు అష్వఖుల్లా ఖాన్, పండిత్ రాంప్రసాద్ బిస్మిల్ చిత్రపటాలను ఆవిష్కరించారు. వారు దేశం కోసం చేసిన త్యాగానాలను జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట కృష్ణ, గోరు గోల్డ్ సుబ్బారెడ్డి, రామ్మోణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దేవుని మాన్యం దారి విషయమై కదిలిన యంత్రాంగం

### - వార్త కథనానికి స్పందించిన అధికారులు



కమలాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త:

ఆదివారం దేవుని మాన్యం భూములకు దారెక్కడ? దయ చేసి దారి చూపండి మహా ప్రభో! అనే శీర్షికన ప్రభాతవార్త ప్రచురించిన కథనానికి స్పందించిన సంబంధిత అధికారులు తమ సిబ్బంది మండల సర్వేయర్, సచివాలయం సర్వేయర్, వీఆర్వో, కట్టుబడులను ఆదివారం అయినప్పటికీ స్వయంగా స్థల పరిశీలనకు పంపారు. కమలాపురం నియోజకవర్గం చదిపిరాళ్ల గ్రామంలో శ్రీఅగస్తేశ్వర ఆలయానికి చెందిన దేవుని మాన్యం భూములకు దారి పునరుద్దరణ విషయంపై ఆలయ కమిటీ ఛైర్మన్ దర్మకర్త జయరామిరెడ్డి, రామలింగారెడ్డి, జయసుబ్బారెడ్డి, రమణారెడ్డి, కమిటీ సభ్యులు హాజరు కాగా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే సమస్య ఉన్న పొలంలో ఎటువంటి అనుమతి లేకుండా పంట సాగు చేసిన దృశ్యాలు చూసి ఖంగుతిన్న కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం అంతా గోపులాపురం, చదిపిరాళ్ల గ్రామ ప్రజల సమక్షంలో విచారణ జరగగా నివవేదికను పై అధికారులకు సమర్పించనున్నట్లు పై అధికారులు భూమి కొలతలకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## బీసీలను అవమానించిన వైసీపీ

కమలాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త:



వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఎంతో చేస్తున్నామని అందుకనుగుణంగా జిల్లా కేంద్రమైన కడపలో బీసీ భవన్ నిర్మాణం చేయడం సంతోషించదగ్గ విషయమే అయినప్పటికీ బీసీల్లో ఉపకులమైన యాదవులను అవమానించడం దారుణమని టీడీపీ బీసీ ఉపాధ్యక్షుడు శంకర్ యాదవ్, బీసీ నాయకుడు అలిదెన సర్పంచ్ ఓబులేసు యాదవ్ అన్నారు. బీసీ భవన్ భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో రమేష్ యాదవ్ పేరు ఉండకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. రాష్ట్రంలో బీసీ సోదరులందరికీ ఎవరేమిటో తెలుసని తెదేపా మాత్రమే బీసీల పార్టీ అన్నారు. ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో వైసీపీకి బీసీల పవర్ ఏంటో చూపిస్తారన్నారు.

## స్టేట్ ఛాంపియన్స్ కడప బాల బాలికల జట్ల ప్రథమ స్థానం

కమలాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త:



కమలాపురం ఎస్ఆర్ఆర్ఎం జూనియర్ కాలేజీలో రెండు రోజులుగా జరుగుతున్న ఎస్‌జీఎఫ్ ఇంటర్ జిల్లా త్రో బాల్ ఛాంపియన్‌సిప్‌ను కడప బాల బాలికల జట్లు కైవసం చేసుకున్నాయి. లీగ్, నాకౌట్ పద్ధతిలో జరిగిన ఈ టోర్నమెంటులో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జట్లు పాల్గొన్నాయి. ఆడిన ప్రతి మ్యాచ్ నందు కడప జట్టు క్రీడాకారులు తమదైన శైలిలో రాణించి ఛాంపియన్లు నిలిచారు. ఈ సందర్భంగా వారిని జిల్లా విద్యా శాఖాధికారి దేవరాజు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల డైరెక్టర్ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తన కళాశాలలో జరిగిన ఈ త్రోబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి మన జిల్లా జట్టు క్రీడాకారులు రాణించి ఛాంపియన్లుగా నిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిలానీబాషా, రాఘవ రెడ్డి, దివాకర్‌రెడ్డి, పీడీ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివ శంకర్‌రెడ్డి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సునీల్, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ ఆహ్వానం

కమలాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త:



శ్రీ వెంకటేశ్వర గోవింద మాల దారులు, కమలాపురం సూర్య హైస్కూలు ప్రాంగణంలో కరస్పాండెంట్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో డిసెంబరు 21 ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య అభిషేకం, 10.30 నుంచి 11 వరకు విష్ణు సహేస నామ పారాయణం, ఉదయం 11 నుంచి 12.30 వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని మహిళలు, నాయకులు, కార్యకర్తలు కల్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ఆలయ కార్యనిర్వాహకులు తెలిపారు.

## లక్ష్య కార్డియాక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరుఅర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త



ప్రతినెల మూడవ ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి, గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ హరితలు తెలిపారు. ఈ ఆదివారం నాడు 22వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 55 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 28 మందికి ఉచితంగా ఇసిజి, 11 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు. డాక్టర్ హరిత 39 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత్స, సూచనలను అందించారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 18, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు బ్లడ్ డొనేట్ గ్రూప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించుటకై రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి అనే నినాదంతో ఆదివారం టీబీ రోడ్లోని ఆర్పి ఎం చర్చినందు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవ స్థాపకులు మున్నా షేక్, ఉపాధ్యక్షులు లేపాక్షి వీరవర్ధన్, డేవిడ్ రాజ్, బాబు సానే,వైష్ణవి. వినయ్. చౌడయ్యా, శివ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:

మండలంలోని దేవళంపల్లి పీహెచ్‌సీ పరిధిలోని దిన్నెపాడు ఆశా వర్కర్లు ఖాళీగా ఉన్నాయని దేవలం పల్లి ప్రాథమిక వైద్యాధికారి రియాజ్ బేగ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ పోస్టులకు కేవలం మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వయసు 14 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్కులు మెరిట్ జాబితా ఆదారంగా ఎంపిక చేస్తారు. వేతనం రూ.10వేలు వరకు చెల్లిస్తారన్నారు. మరింత సమాచారం కోసం దేవలంపల్లి వైద్యాధికారిని సంప్రదించాలన్నారు.

## గంగమ్మ జాతరలో శత చండీ హోమం

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:



అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ జాతర గంగమ్మ దేవాలయంలో రెండు రోజులుగా అమ్మవారికి లోక కల్యాణం కోసం శత చండీ హోమం నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు సెల్లు వంశీయులు గంగన్న సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఈ హోమం నిర్వహించారు. అమ్మవారిని కుంకుమతో అలంకారం చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. వేద పండితులు కుమారస్వామి వర్మ ఆధ్వర్యంలో పదిమంది బ్రాహ్మణుల చేత ఈ హోమం నిర్వహించారు. ఈ హోమం మూడు రోజుల పాటు అమ్మవారి సన్నిధిలో నిర్వహిస్తున్నట్లు అమ్మవారి అర్చకులు సెల్లు వంశీయులు సురేంద్ర యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట

### - మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:



తెదేపా హయాంలోనే ముస్లిం మైనార్టీలకు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం లక్కిరెడ్డిపల్లిలో ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులు ఉత్సాహంగా టపాకాయలు పేల్చుతూ బ్యాండ్ వాయిద్యాల మధ్య రమేష్ కుమార్‌రెడ్డిని పెట్రోలు బంకు నుంచి తన నివాసం వరకు ఊరేగింపు చేశారు. ఈ దోపిడీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అరాచకాలను వివరించారు. కార్య క్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఆర్.నాగేంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ చెంద్రాయుడు, మైనార్టీ నాయకుడు షఫీనాయక్, బడుగు వాసుదేవుడు, ధర్మారెడ్డి, మంజూర్ ఫక్రుద్దీన్, బాబురెడ్డి, ఇర్ఫాన్, డీఎస్ ఖలీల్ బాషా, ఫయాజ్, ఖాదర్‌వల్లి, హుసేన్, శివకుమార్ యాదవ్, గౌస్‌పీర్, దిలీప్ రాజు, తుమ్మల గంగయ్య, అహ్మద్, అల్లాబకాష్, రిజ్వాన్ పాల్గొన్నారు.

## ఇదేంఖర్మ రాష్ట్రానికి అంటున్న ప్రజలు : టిడిపి

కడప వైద్య విభాగం, డిసెంబరు 18, ప్రభాతవార్త:



ఇదేం కర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండా రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి యూనిట్ క్లస్టర్ జలతోటి జయకుమార్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరంలోని మూచుపల్లి బస్టాండు వద్ద నుంచి బజారు టీ స్టాల్ నందు తెదేపా నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలం భిస్తు న్న తీరుపై ప్రజల్లో వ్యాపారస్థుడికి చాలా కష్టంగా జీవనం సాగిస్తున్నా రన్నారు. కార్యక్రమంలో తెదేపా 28వ డివి జన్ ఇన్‌ఛార్జి గాజులపల్లె రాఘవేంద్ర, ఉపాధ్యక్షులు షేక్‌అల్లాబకాష్, బాలుడు, వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ రద్దు సరికాదు

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 18, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం మైనార్టీ విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్‌లు రద్దు చేయడం సరికాదని వెంటనే డిప్యూటీ సీఎం మైనార్టీ శాఖామంత్రి అంజాద్‌బాషా స్పందించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి జాకీర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ విద్యార్థులకు ఇచ్చే ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను, మైనార్టీ విద్యార్థులకు ఇచ్చే మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను రద్దు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ విషయంపై మైనార్టీ శాఖామంత్రి అంజాద్‌బాషా స్పందించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఉచిత నిర్బంద విద్యను సాకుగా చూపి కేవలం 9, 10 తరగతి విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్‌లను పరిమితం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, అన్నమయ్య జిల్లా నాయకులు స్వరూప్ తేజ పాల్గొన్నారు.

## సినీ ఫైనాన్సియర్లలో ఆందోళన

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 18, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరులో ఉన్న సినీ ఫైనాన్సియర్ వ్యాపారుల్లో ఆందోళన మొదలైంది. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో వ్యాపారులు పడ్డారు. ఎక్కడ ఈడీ అధికారులకు ఫైనాన్స్ వ్యాపారి ఎవరి పేర్లు చెబుతారో అని మదనపడుతున్నారు. ఓ సినీ ఫైనాన్స్ వ్యాపారి పేరుతో రూ.57 కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అంత డబ్బు తాము ఇవ్వలేదంటూ ఈడీ అధికారులకు వ్యాపారులు మొరపెట్టుకుంటున్నట్లు సమాచారం.

## చేనేత కళలు, హస్తకళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది

**– ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా**

కడప కార్పొరేషన్, డిసెంబరు 18, ప్రభాతవార్త:



దేశ సంస్కృతి సాంప్రదాయాల మేళవింపుగా వారసత్వ కళలకు జీవం పోస్తూ దేశ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేత కళలు, హస్తకళలు శ్రామిక జీవన సౌందర్యానికి ప్రతీకలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా అన్నారు. కళాభారతి చేనేత హస్తకళా మేళా అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం కడప కళాక్షేత్రంలో అఖిల భారత హస్తకళ, చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయం తరువాత ప్రధానమంత్రి చేనేత వస్త్ర పరిశ్రమ అని పేర్కొన్నారు. కళాకారులచే నేరుగా అమ్మకం ప్రదర్శనలు జరుగుతున్నట్లు తెలిపారు. చేనేత కళాకారులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్పొరేటర్ అజ్మతుల్లా, వైకాపా నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ హస్త కళలను ఆదరించి చేనేతలను ప్రోత్సహించాలని కోరారు. కళాభారతి అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని రకాల చేనేత వస్త్రాలు ప్రదర్శించినట్లు తెలిపారు. నాణ్యత గల వస్త్రాలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సుభాన్‌బాషా, తోటా కృష్ణ, మాస్టర్ అహ్మద్, డైరెక్టర్ మియా పాల్గొన్నారు.

## సీఎం సొంత నియోజకవర్గంలోనే కల్తీ మద్యం తయారీ విక్రయం

వేంపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త :



వైకాపా పాలనలో రాష్ట్రం కల్తీ మద్యాంధ్రప్రదేశ్‌గా తయారైందని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ ఎక్కడో కాదు.. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోనే ప్రభుత్వ మద్యం దుకాణాల్లోనే యథేచ్ఛగా కల్తీమద్యం తయారీ, విక్రయాలు జరుగుతున్నాయన్నారు. శనివారం ఎక్సైజ్ అధికారులు వేంపల్లెలో ప్రభుత్వ మద్యం దుకాణాల పై దాడులు జరిపి కల్తీ మద్యాన్ని, స్పిరిట్‌ను, ఖాళీ సీసాలను, నకిలీ లేబుళ్లను స్వాధీనం చేసుకున్నారన్నారు. కంచెయే చేను మేసినట్లు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బందే చేతివాటంతో ఖరీదైన బ్రాండెడ్ మద్యం సీసాల నుండి కొంత మద్యాన్ని సిరంజీలతో లాగి వేరే ఖాళీ సీసాలలో నింపి ఆ మేరకు చీఫ్‌లిక్కర్‌ను గానీ, స్పిరిట్‌ను కానీ, నీళ్లను కానీ బ్రాండెడ్ మద్యం సీసాల్లోకి ఎక్కించి అక్రమార్జన చేస్తూ తాగుబోతుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన దానికి పూర్తి విరుద్దంగా వ్యవహరిస్తోందన్నారు. మద్యం పాలసీని జగన్ ప్రభుత్వం ఆదాయ వనరుగా చూస్తోందని, తాగుబోతుల రక్తంతో వ్యాపారం చేస్తోందన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే మద్యనిషేధాన్ని వెంటనే రాష్ట్రంలో అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## కల్తీ మద్యాన్ని అరికట్టాలి

**– నైతిక బాధ్యతతో బాధితులను ఆదుకోవాలి**

వేంపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త :




రాష్ట్రంలో జరుగుతున్న కల్తీ మద్యం విక్రయాలను ప్రభుత్వం అరికట్టాలని వేంపల్లె మండల టీడీపీ కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్‌లు అన్నారు. ఆదివారం వేంపల్లెలోని టీడీపీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా వైకాపా ప్రభుత్వ పనితీరు ఉందని అన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోని మేజర్ పంచాయతీలో ఉన్న వేంపల్లె బ్రాంది షాపులో కల్తీ మద్యం విక్రయాలు జరుగుతుండడం దురదృష్టకరం అన్నారు. గత కొన్ని రోజుల నుండి మద్యం షాపుల్లో పనిచేసే వ్యక్తులే కల్తీ మద్యం విక్రయాలు చేయడంతో పాటు బాటిల్‌కు ఉన్న లేబుల్‌ను మార్చి అదనపు ధర పెట్టి విక్రయాలు చేయడం చూస్తోంటే ఎంతమేరకు అవినీతి జరిగిందో చెప్పవచ్చన్నారు. చిన్న చిన్న ఫంక్షన్లు జరిగే సమయంలో ఒకే వ్యక్తి ఐదు నుండి ఆరు బాటిళ్లు కొనుగోలు చేసి పార్టీలు చేసుకుంటూ ఉంటే అలాంటి వారిపై కేసులు పెట్టే ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ మద్యం దుకాణాల్లోనే కల్తీ మద్యం విక్రయాలు జరుగుతోంటే నిగా పెట్టకపోవడం చాలా దారుణం అన్నారు. కల్తీ మద్యం సేవించి చాలామంది అనారోగ్యం పాలయ్యారని, అటువంటి వారిని గుర్తించి ప్రభుత్వమే నైతిక బాధ్యతతో చికిత్సలు చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గోగుల మల్లికార్జున, మహమ్మద్, ఇనయతుల్లా, వీరభద్ర, పోతిరెడ్డి శివ అల్లాబక్ష, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడితో శబరిమలకు బయల్దేరిన అయ్యప్ప దీక్షాపరులు

బద్వేలు అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త :



కార్తీక మాసంలో అయ్యప్ప మాలాదారణ చేసిన అయ్యప్ప దీక్షాపరులు 41 రోజులు భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామిని స్మరించుకుంటూ ప్రతి రోజూ నియమ నిష్టలతో ప్రత్యేక పూజల్లో పాల్గొంటూ ఆదివారం బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుస్వాముల మంత్రోచ్ఛరణల మధ్య ఇరుముడి కట్టుకొని శబరిమలలో వెలసిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామివారిని దర్శించుకొని ఇరుముడి సమర్పించుకునేందుకు గురుస్వామి మేడా చంద్ర శేఖర్, పత్తి రాఘవేంద్రరావు, బెస్తమల్ల శివ కుమార్, పత్తి సాయి పవన్‌తో పాటు అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు బయల్దేరి వెళ్ళారు. అయ్యప్ప దీక్షాపరులకు ఆవోపా సెక్రటరి జొన్నలగడ్డ శ్రీధర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బచ్చు సురేష్ బాబు, శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్ పబ్బతి హజరత్, తేజా గార్మెంట్స్ రాము, గౌరి సాయి రెస్టారెంట్ అండ్ బార్ అధినేత బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, వీరభద్రస్వామి దేవాలయం అధ్యక్షులు దేవతి సురేంద్రతో పాటు పలువురు అయ్యప్ప దీక్షాపరులకు పూల మాలలు వేసి స్వీట్ బాక్సులు, బిస్కెట్లు అందజేసి అయ్యప్ప స్వామి దీక్షాపరుల ఆశీర్వాదం పొందారు. వీరి వెంట దొంతంశెట్టి జయకుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సుస్థిర ఆరోగ్యమే లక్ష్యంగా పరిశుభ్రతా వారోత్సవాలు

–ప్రత్యేక పారిశుద్య వారోత్సవాలలో భాగంగా పట్టణంలో అవగాహనా ర్యాలీ

రాయచోటి.డిసెంబర్ 18 ప్రభాతవార్త




సుస్థిర ఆరోగ్యమే లక్ష్యంగా పరిశుభ్రతా వారోత్సవాలు అని మున్సిపల్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మల్లిఖార్జున అన్నారు. ప్రత్యేక పారిశుద్య వారోత్సవాలలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో మున్సిపాలిటి కమీషనర్ రాంబాబు ఆద్వర్యంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ క్లీన్ సిటీ క్లీన్ ఆంధ్రప్రదేశ్ అవగాహనా ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీని స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమయింది. ఈ సందర్బంగా పట్టణాలు, నగరాలు పారిశుద్యం పై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. పట్టణంలో ఉన్న ప్రజలు కూడా తడిచెత్త, పొడి చెత్త, ప్రమాదకరపు చెత్తలను వేరు వేరు చేసి చెత్త సేకరణ కార్మికులకు సహకరించి స్వచ్ఛ రాయచోటి కోసం అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు, శ్రీనివాస్, శానిటేషన్ నరసింహ, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణలో ఆయుర్వేదిక్ వైద్యం కీలకం

**– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

రాయచోటి అర్బన్.డిసెంబర్ 18 ప్రభాతవార్త




వ్యాధుల నివారణలో ఆయుర్వేదిక్ వైద్యం కీలక పాత్ర పోషిస్తోందని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటిలో శ్రీ జీవక ఆయుర్వేదిక్ వైద్యశాల తిరుపతి వారి ఆద్వర్యంలో నిర్వహించిన ఉచితమెగా ఆయుర్వేద వైద్య శిభిరం ప్రారంభంలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయుర్వేదంపై ప్రజలలో అవగాహన పెంపొందాలన్నారు. ఆయుర్వేద వైద్యం మానవ జీవితానికి ఏ విధంగా ఉపయోగపడుతుందనే అంశాలును ఆయన వివరించారు. ఉచితంగా మందుల పంపిణీతోపాటు ఉచితంగా వైద్య పరీక్షలు, ఆయుర్వేదంపై అవగాహన సూత్రాలు, నిత్యజీవితంలో అనుసరించడం ద్వారా కలిగే ఉపయోగాలును చక్కగా తెలియజేయడం అభినందనీయమన్నారు.

### వైద్య శిభిరానికి విశేష స్పందన:

ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. కీళ్ల నొప్పులు, కీళ్లవాపులు, పక్షవాతం, న్యూరో సమస్యలు, మైగ్రేన్ తదితర సమస్యలు గల రోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి వైద్యసేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో గాలివీడు ఎంపిపి, వైస్ ఎంపిపిలు జల్లా సుదర్శన్‌రెడ్డి, మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, వైఎస్సార్‌సిపి నాయకులు బేపారిమహమ్మద్‌ఖాన్, అన్నాసలీం, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

రాజంపేట అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త



రాజంపేట పట్టణంలోని తుమ్మల అగ్రహారంలోని బేతేలు చర్చిలో ముందస్తు క్రిస్మస్ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కేక్‌ను కట్‌చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా మందరం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద క్రిస్టియన్లకు ఎమ్మెల్యే వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి తంబెల వేణుగోపాల్‌రెడ్డి, ఒంటిమిట్ట ఎంపిపి గడ్డం జనార్దన్‌రెడ్డి, చర్చి ఫాదర్, పలువురు క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనిలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలం

**బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి రమేష్‌నాయుడు**

రాజంపేట అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపుకొంటూ కూడా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూడ విఫలమైందని బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు విమర్శించారు. ఆదివారం జగనన్న లేఅవుట్‌లను బిజెపి నేతలు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ సర్కార్ జగనన్న లేఅవుట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూడ విఫలమైందన్నారు. కనీస సౌకర్యాలు లేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సొమ్ము ఒకరి సోకు ఒకరిది అన్న చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్రం సొమ్ముతో రాష్ట్ర ప్రభుత్వం సోకు పడుతుందని ఎద్దేవా చేశారు. ట్యాంకర్లతో నీటిని కొని ఇళ్లు నిర్మించుకొనే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ఇళ్లు కట్టుకొంటున్న పేదలకు బిల్లులు కూడ చెల్లించడంలేదని ధ్వజమెత్తారు. కానీ జగనన్న కాలనిల్లో ముఖద్వారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు సిగ్గులేదా అని ధ్వజమెత్తారు.కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జికె నాగరాజు, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు డి.సుభద్ర, డి.ప్రభావతి, పి.రమణ, తోట నగేష్ పాల్గొన్నారు.

## పది లీటర్‌ల నాటు సారా స్వాదీనం ఒకరు అరెస్ట్

చిన్నమండెం.డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని పడమటి కోన గ్రామ శిభిరాల్లో నాటు సారాయి తీసుకు వెళుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి పది లీటర్‌ల నాటు సారాయి స్వాదీనం చేసుకుని అతను సారాయికి ఉపయోగించే నల్లబెల్లం ఎక్కడి నుంచి తెచ్చాడని ఎవరు పంపిణీ చేశారని వివరాలు అడిగి విచారణ జరుగుతున్నట్లు పోలీస్‌లు తెలిపి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

## తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన

బద్వేలు రూరల్, డిసెంబరు 18 ప్రభాతవార్త :

తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన వ్యర్థాలపై శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరి పెంచల్ స్వామి క్లాప్ ప్రోగ్రామ్‌తో ప్రజలకు అవగాహన కల్పించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించి, విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి, అనంతరం 17వ వార్డు శ్రీ కృష్ణ దేవరాయ నగర్ సచివాలయం నందు ప్రజలకు చెత్త సేకరణ పై అవగాహన కల్పిస్తూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి చెత్త ఒక బుట్టలో, పొడి చెత్త ఒక బుట్టలో, హానికరమైన వ్యర్థాలు ఒక బుట్టలో వేర్వేరు బుట్టలలో వేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వారి వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మురికి నీటితో దోమలు ఉత్పత్తి జరిగి అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని, మురికి నీరు కాలువలోనే ప్రవహించే విధంగా చూడాలని, మురికి నీరు రోడ్డుపైకి వస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు ప్రజలు సహకరించాలి

రాజంపేట అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త



రాజంపేట పట్టణంలో పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలంటే ప్రజలు సహకరించాలని శానిటరి ఇన్‌స్పెక్టర్ శంకర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటిలోని పారిశుధ్య కార్మికులు తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా సేకరించి పంపాల్సి ఉందన్నారు. అంతేగాకుండా ప్లాస్టిక్ నిషేదం చేయాలని సిడి ఎంఎ కమిషనర్ ఆదేశించారన్నారు. వీటన్నింటిని అమలు చేయాలంటే పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని కోరారు. తడి, పొడి చెత్తను సేకరిస్తామని పారిశుధ్య కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. పాతబస్టాండులో మానవహారంగా కూడ ఏర్పడ్డారు.

## జగన్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

**మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి పి.ప్రవీణ్‌కుమార్**

నందలూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని నందలూరు మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి పసుపులేటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు సూచనమేరకు మండలంలోని పాటూరు గ్రామ అధ్యక్షుడు ముమ్మడిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ ప్రభుత్వం ప్రజలందరూ ఆంధ్ర రాష్ట్రానికి ఇదేంకర్మ అని ఆక్రోశంగా ఉన్నారన్నారు. రాష్ట్రం అవినీతిలో నంబర్‌వన్, గంజాయి రవాణాలో నంబర్‌వన్, అప్పుల్లో నంబర్‌వన్‌గా ఆంధ్రప్రదేశ్ ఉందని ఆయన అన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే తెలుగుదేశంపార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలందరూ టిడిపికి మద్ధతు తెలపాలని, పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాగిరెడ్డిపల్లె రామ అధ్యక్షుడు గంధం గంగాధర్, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గుండు సురేష్, వెంకటసుబ్బరాజు, ముమ్మడిశెట్టి వెంకటసుబ్బయ్య, కోడూరు మురళి, పసుపులేటి శ్రీనివాసులు, కొండూరు వెంకటేష్, భూశెట్టి సాయికిరణ్, మలిశెట్టి నాగరాజు, కోటకొండ కృష్ణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

**350 మందికి ఉచిత వైద్య పరీక్షలు**

బద్వేలు అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అపుస్మా కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద్ న్యూరోకేర్ హాస్పిటల్ డా॥ నవీన్ ప్రసాద్ సహకారంతో ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరంలో బద్వేలు మరియు చుట్టుప్రక్కల గ్రామాల నుండి సుమారు 350 మందికి పైగా వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులు అందజేశారు. అనంతరం డా॥ ఎస్.వి.నవీన్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలు తీవ్రం కాకుండా ఉండవచ్చన్నారు. ముఖ్యంగా మెదడు, వెన్నెముక, తలనొప్పి, మూర్ఛ, ఫిట్స్, పక్షవాతం, వణుకుడు, మతిమరుపు, నరాల బలహీనత, తిమ్మిర్లు, మెడ నొప్పి, నడుము నొప్పి, కళ్లు తిరుగుట, నిద్ర లేమి సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు సంబంధిత వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు పాటిస్తూ క్రమం తప్పకుండా యోగా, నడక, వ్యాయామం లాంటివి అనుసరించడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. అనంతరం పలువురు రోగులకు అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరానికి మా ఫిజియో థెరపి వైద్యులు డా॥ మహబూబ్ పీరా, సిబ్బంది పాల్గొని అవసరమైన సేవలందించారు. అనంతరం అపుస్మా కమిటీ బద్వేలు డివిజన్ అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్ రెడ్డి, జనరల్ సెక్రటరి తలారి రత్నం, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ట్రెజరర్ సుబ్బారెడ్డి, రాధిక స్కూల్ భాస్కర్ లు మాట్లాడుతూ బద్వేలు ప్రాంత ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కడప నగరంలోని ప్రసాద్ న్యూరోకేర్ హాస్పిటల్ డా॥ ఎస్.వి.నవీన్ ప్రసాద్ బద్వేలు పట్టణంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చేపట్టి సుమారు 350 మందికి పైగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందజేయడంతో పాటు, నరాలు, మెదడు, వెన్నుపూస, కండరాల సమస్యలతో దీర్ఘకాలికంగా ఇబ్బందిపడుతున్న వారికి దూర ప్రాంతాలకు వెళ్ళకుండా మన ఎన్జీవో హోంలో వైద్య శిబిరం ద్వారా వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం సంతోషకరం ఉందన్నారు.

## శ్రీ సివియన్ మౌలిక సిల్క్స్‌ను ప్రారంభించిన అనసూయ భరద్వాజ్

ప్రొద్దుటూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె రోడ్డు లోని శ్రీ సివిఎన్ మౌలిక సి సిల్క్స్ నూతన బట్టల దుకాణాన్ని ఆదివారం ప్రముఖ టీవీ, సినీతార అనసూయ భరద్వాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణానికి రావడం ఇదే మొదటి సారి అని, ఇక్కడ ప్రజలు తనకు ఘన స్వాగతం పలకడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ నడిబొడ్డున కాకుండా, దొరసాని పల్లె లాంటి గ్రామీణ ప్రాంతంలో బట్టల దుకాణాన్ని ఏర్పాటుకు సాహసించిన యజమాని వెంకటేష్ను అభినందిస్తున్నానన్నారు. వ్యాపారంపై మంచి నమ్మకం రావాలంటే అన్ని రకాలతో కూడిన నాణ్యమైనబట్టలు, సరసమైన ధరలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, వ్యాపార ప్రముఖులు, మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వండాడి నారాయణ ఆకస్మిక మృతి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :



మండల ప్రజా పరిషత్ కార్యాలయము, లక్కిరెడ్డిపల్లె మండలము నందు ఆఫీస్ సబార్డినేట్ గా పని చేసి 31.07.1996న ప్రదవీ విరమణ చేసిన వండాడి నారాయణ. ఆదివారం మధ్యాహ్నం ఆకస్మికంగా మరణించారు. వండాడి నారాయణ అంత్యక్రియలు సోమవారం వారి స్వగ్రామం అయిన లక్కిరెడ్డిపల్లె మండలం కొత్తపల్లె గ్రామం నందు జరుగును. కావున వారి చివరి చూపుకోరకు వీక్షించువారు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు హాజరయి సంతాపము తెలుపవలెనని వారి కుటుంబసభ్యులు కోరారు.

## గోవింద మాల భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి శ్రీవేంకటేశ్వర నిశ్చితార్థం

కడప వైద్య విభాగం, డిసెంబరు 18, ప్రభాతవార్త:



గోవింద మాల భక్త బృందం ఆధ్వర్యంలో కడప నగరం మున్సిపల్ మైదానంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిశ్చితార్థ కార్యక్రమం ఆదివారం జరిగింది. అనంతరం ఐదు గంటలకు సువాసిని స్త్రీలచే కుంకుమార్చన, ఎదురుకోలోత్సవం, ఊంజల్ సేవ, ఏకాంత సేవ కార్యక్రమం జరిగింది. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులైనట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## సాయిబాబ మందిరంను సందర్శించిన చీఫ్ జస్టీస్ మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి గోపాల గౌడ

వీరబల్లి.డిసెంబర్ 18 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలో వెలసిన షిరిడి సాయి మందిరంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాల గౌడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు రాఘవేంద్రస్వామి ఆయనకు వేద ఆశీర్వచనము, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా మాజీ న్యాయమూర్తి గోపాల్‌గౌడ మాట్లాడుతూ ఇంత మారుమూల ప్రాంతంలో ఇంత పెద్ద గుడి కట్టడం ఈ ప్రాంతానికే శుభపరిణామమన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ రామక్రిష్ణమరాజు, విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి, కలిసి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గోపాల్‌గౌడ, టీడీపి జిల్లా నాయకులు జగన్‌మోహన్‌రాజు, రైతు సంఘము నాయకుడు మదన్‌మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర భక్తి చానల్ డైరెక్టర్‌ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడిపి మండల అధ్యక్షులు భానుగోపాల్‌రాజు, తుమ్మల రమేష్, సుధాకర్, నేతిరమేష్, గుదే నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి సైకిల్ వితరణ చేసిన లయన్స్‌క్లబ్

రాజంపేట అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త




రాజంపేట లయన్స్‌క్లబ్ ఓ పేద విద్యార్థికి దాత సహాయంతో సైకిల్‌ను అందించింది. ఆదివారం జడ్‌పి హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో పేద విద్యార్థికి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి ఆర్థిక సహాయంతో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యంరాజు సైకిల్‌ను అందజేశారు.కార్యక్రమంలో రీజనల్ ఛైర్మన్ అబ్దుల్లా, లయన్స్‌క్లబ్ కార్యదర్శి రవికుమార్,కోశాధికారి నరసింహరాజు పాల్గొన్నారు.

## నలుగురు జూదరులు అరెస్ట్

కడప క్రైం, డిసెంబరు 18, ప్రభాతవార్త:



చిన్నచౌకు పోలీసుస్టేషన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో ఆదివారం జూదమాడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు చిన్నచౌకు సీఐ శ్రీరామ్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన వివరాల మేరకు నగరానికి చెందిన నలుగురు వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.3100 నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.